VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704579 704579

సంపుటి 25 సంచిక 27 | విజయవాడ 13-5-75 మంగళవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఎకరువుద్వారా	నొక్కుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

హిమాచల్ ప్రదేశ్‌లో భూ ప్రకంపనలు

సిమ్లా మే 12

ఇటీవల భూకంపానికి గురైన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ప్రాంతంలో నిన్న స్వల్పంగా భూమి కంపించింది. దీనికి ప్రజలు భయంతో ఇండ్ల నుండి పారిపోయారు. నిన్న మరో ప్రాంతంలో కూడా ప్రకంపనలు సంభవించాయి. ప్రాణనష్టం వివరాలు తెలియలేదు.

ఇవీలోకం

ఈ ప్రభుత్వం అవినీతి ఎక్కువని మనకెందుకు తెలీదూ? మనం గూడా ఒకప్పుడు మంత్రులమేగదా.

త్వరలో గ్లూకోనెట్ కంపెనీ స్వాధీనం

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

ప్రస్తుతం మూసివేయబడివున్న గ్లూకోనెట్ లిమిటెడ్ (కలకత్తా)ను ప్రభుత్వం త్వరలో స్వాధీనం చేసుకుని ప్రాణరక్షణకు ఉపయోగపడే మందులు ఉత్పత్తి చేసేట్లు తర్వాలు తీసుకుంటుందని వెడు రాజ్యసభలో పెట్రోలియం, రసాయనశాఖామంత్రి శ్రీకె డి మాలవ్యా చెప్పారు.

వర్కింగ్ బెంగాల్ ప్రభుత్వంతో యీ సమస్యపై చర్చలు జరిపేందుకు స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ కొద్దిరోజులలోనే కలకత్తా వెళ్లారని ఇక ప్రశ్నకు జవాబుగా మాలవ్యా చెప్పారు.

కంపెనీ మూసివేతకు సంబంధించి కంపెనీ మేనేజ్‌మెంటు అందజేసిన సమాచారం సంతృప్తికరంగాలేదని, వాటిని పరిశీలించవలసి జరుగుతుందని మాలవ్యా చెప్పారు.

ఆ కంపెనీ యూనిక్రెమిన్ యూనిఫేమ్, పెథిడిన్ హెచ్, సి, యల్, ప్రొమెథిన్ హెచ్ ఎ. యల్ వేంబూపలెంటు అంటి మొదలైన మందులు ఉత్పత్తి చేస్తుందని ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

1974 లో ఆ కంపెనీ అన్ని ఉత్పత్తులు నష్టపోతూ వచ్చింది. కంపెనీకి నష్టాలు సంభవించినందువల్ల అప్పులపాలు కావడం, ఆర్థికబాధ్యతలు యెదుర్కోడం కంపెనీ మూసివేతకు కారణంగా చెబుతున్నారు.

డివిడెండ్లపై ఆంక్షల రద్దుకు తిరస్కృతి

ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

డివిడెండ్ సంపదపై ఆంక్షలను తక్షణం ఉపసంహరించే అవకాశంలేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ప్రకటించారు.

"అభివృద్ధి ఉత్పత్తిదార్ల సంస్థకే వ్యాపార సామర్థ్యాన్ని ప్రారంభిస్తూ డివిడెండ్‌పై ఆంక్షల ఉపసంహరణ పెట్టుబడులు పెరిగేందుకు దోహదం చేస్తుందని తాను భావించడంలేదన్నారు ఆంక్షల విధింపు ఉత్పత్తికి ప్రోత్సాహంగా తయారైందన్న సంద్ర అధ్యక్షులు శ్రీ సోమయ్య వ్యాఖ్యను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానికి ఆంక్షలకు కంపెనీలు తమ పొదుపును ఉత్పత్తి పెట్టుబడులకు ఉపయోగించేందుకు దోహదం చేసాయని శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

పెట్టుబడులుగాను లభించే వనరుల పరిమితిని పెంచుకునేందుకు మరికొన్ని రంగాలను ఎన్నుకునేలోగా తీసుకురావాల్సిన వరకం ఎంతైనా వున్నదన్నారు

గత సంవత్సరం ప్రభుత్వం చేపట్టిన డివిడెండ్లపై ఆంక్షల విధానాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు పరచాలి ద్రవ్య ఆంక్షల విధానంలో పడ్డ లోటు ఆర్థిక విధానంతో ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంవల్ల మరింతగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అభివృద్ధి రేటు తక్కువగా వుండిపోతుంది. అటువంటి పరిస్థితి ఎవరికీ ప్రయోజనకరం కాదు.

పొదుపును సాధ్యమైనంత ఎక్కువగా చేయడంద్వారా దారిద్ర్యం, అభివృద్ధి సమస్యలను ఎదుర్కోవచ్చును. అయితే యీ పొదుపును ప్రాధాన్యత రంగాలకు జాగ్రత్తగా వినియోగించాలి అని ప్రధాని చెప్పారు.

ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక తర్వాతలు వ్యతిరేకంగా కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేయడంవల్ల విచారం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో విభజన ప్రభుత్వ ప్రైవేట్ రంగాల ప్రాతినిధ్యపై గాక, ప్రాధాన్య, అప్రాధాన్యరంగాల ప్రాతినిధ్యపై వుండాలనే అభిప్రాయంతో ప్రధాని అంగీకరించారు.

ఎగుమతులపై ప్రత్యేక మంత్రివర్గ కమిటీ

ఆర్థిక మంత్రి అధ్యక్షులుగా ఎగుమతుల అక్ష సంబంధించి ప్రత్యేక మంత్రివర్గ కమిటీని ఏర్పాటుచేసినట్లు శ్రీమతి గాంధీ ప్రకటించారు

లాభంవుండే రంగాలలోనే పొదుపును పెట్టుబడిగా పెట్టాలనే శ్రీమతి గాంధీ బలపరిచారు దేశంలో పొదుపు చాలా తక్కువగా వదినుండి పన కొంచు కారం వరకు మాత్రమే వుంటుంది పట్ల ఆందోళన వ్యక్తంచేశారు

ఈ పొదుపులో మార్పు తక్కువగాన్ని విలాసభరితులు, నగదు కొనుగోళ్ళవడంపై ఖర్చుచేయడం జరుగుతున్నదని, యీ ఎద్దడిని మార్చాలని చెప్పారు,

పొరుగు దేశాల్తో జోక్యం చేసుకునే వుద్దేశంలేదు

పొరుగు దేశాలు లేక యితర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకునే వుద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు,

అదే సమయంలో దేశవిధానాలను స్వతంత్రంగా కాని పరోక్షంగా కాని ప్రభావితం చేసే విషయాలనుకూడా ఎత్తిచూపుతామని అన్నారు

దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునేందుకు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పురోగమనం సాధించాలని భారత్ వాంఛిస్తున్నదన్నారు

భారతరాష్ట్రపతి తర్వాత శక్తిని ప్రదర్శించిన తర్వాత భారతదేశ వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ శ్రీమతి గాంధీ పైవిధంగా అన్నారు.

ఈ విషయాలతో అధికారం సంపాదించేందుకు భారత్ ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయం వృద్ధికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అటువంటి పుదేం భారతదేశానికి లేదని చెప్పారు.

అత్కూరు గిరిజన కార్పొరేషన్‌లో రు.70 వేల గల్లంతు

అత్కూరు, మే 12

కర్నూలుజిల్లా అత్కూరు గిరిజన కార్పొరేషన్‌లో రు 70 వేల వరకు గల్లంతు అయినట్లు బయటపడింది

ఇటీవల జరిగిన ఆడిటింగ్‌లో రు. 70 వేల లెక్కలేవీ సామాన్యం నిర్వహణ లాలూచీ వస్తువులవల్ల గల్లంతయినట్లు వెలడుంది ఇందుకు కార్పొరేషన్ మేనేజర్ కారణమని తెలుస్తున్నది నిర్వహణలో ఆయన అనుసరించిన పద్ధతులవల్ల యీ మొత్తం గల్లంతు అయిందని గిరిజనులు భావిస్తున్నారు

ఈ కార్పొరేషన్ మేనేజర్ గతంలో యీ ప్రాంతంలోనే సహకార ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారని పాత సంబంధాల వల్ల ఈ గల్లంతు జరిగిందని గిరిజనులు అంటున్నారు. అందువల్ల దీనిపై మెజిస్ట్రేట్ విచారణ జరపించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు

భారతే రెండవ అణుపరీక్ష?

న్యూస్‌వీక్ కథనం

న్యూఢిల్లీ, మే 12

రెండవ అణు పరీక్ష జరిపేందుకు భారతదేశం సన్నాహాలు జరుపుతున్నదని గూఢచార వార్తలను ఉటంకిస్తూ న్యూస్‌వీక్ వారపత్రిక తెలిపింది.

అణాస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై జెనీవా సమావేశాలు జరుగుతున్న సమయంలో అమెరికా అధికారి ఒకరు "న్యూఢిల్లీ యీ సమావేశం ముగిసే వరకు భారత్ ఆగవచ్చును అని అన్నారని వారపత్రిక తాజా సంచికలో ప్రకటించింది.

నెలరోజులపాటు జరిగే జెనీవా సమావేశం అణు రాంతికర వినియోగానికి దోహదం చేయడం వరకు పరిమితమైనదిగా ఉన్నందున పుట్టుకొచ్చిన అనుమానాన్ని నిరోధించేంత వరకైనదిగా ఉన్నందున అనే అంశాన్ని వివరించింది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 12

విజయవాడలో నేడు గరిష్ఠ కార్యక్రమాలు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 114.0 ఫారన్ హీట్ డిగ్రీలు.

విజయవాడలో మరో అగ్నిప్రమాదం

విజయవాడ మే 12

విజయవాడ పాతబస్తీ బ్రాహ్మణ వీధిలో నేడు ఒక ఇల్లు దగ్ధమయింది

ప్రమాదవార్త తెలిసిన ఈ ఘటనపట్ల మెయ్యి యూనిట్లు ఆర్పివేయడ్డాయి.

సకాలంలో మంటలు ఆర్పివేయడ్డాయి

ఉదయం 9.30 గంటలకు ఈ ప్రమాదం జరిగిన వార్త అందినవెంటనే మూడు అగ్నిమాపకదళాలతో పాటు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ భరత్‌రావు ఈ ప్రాంతానికి వెళ్ళారు

గత మధ్యాహ్నం పరీక్ష కంపెనీవద్ద గడ్డివాము దగ్ధమయింది మంటలు వ్యాపించకుండా నివారించడం జరిగింది డివిజనల్ ఫైర్ ఆఫీసర్ భరత్‌రావు కలెక్టర్ శ్రీ సంతానం ఆ ప్రాంతానికి వెళ్ళారు.

కొమ్మిరెడ్డిపల్లిలో

తిరువూరు తాలూకా కొమ్మిరెడ్డిపల్లి హరిజనవాడ ఈ నెల 8 న అగ్నిప్రమాదానికి గురై 31 ఇండ్లు దగ్ధమయ్యాయి. వారందరు కుటుంబానికి నూరురూపాయల చొప్పున సహాయం అందజేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 12

విజయవాడలో నేడు గరిష్ఠ ఉష్ణోగ్రత 114.0 ఫారన్ హీట్ డిగ్రీలు.

1976 మార్చిలోగా లోక్‌సభ ఎన్నికలు

వ్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సరోజిని మహిషి ప్రకటన

న్యూఢిల్లీ మే 12

ప్రస్తుత లోక్‌సభ గడువు పూర్తికాగానే 1976 మార్చి 18 వ తేదీలోగా కొత్త లోక్‌సభ ఎన్నికలు మామూలుగానే పార్టీపరమైన ఎన్నికలు జరుగుతాయని వేమ రాజ్యసభలో చెప్పారు.

బిహార్, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, జమ్మూ-కాశ్మీరులలో మినహా, అన్ని రాష్ట్రాలలోను కేంద్రపాలిత ప్రాంతాలలోను శాసనసభ, పార్లమెంటు నియోజకవర్గాల విభజనకు సంబంధించిన కార్యక్రమాలు పూర్తిఅయ్యాయని తెలియజేశారు.

కార్యక్రమాలు పూర్తి చేయ్యబడిన ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతంలోను నియోజక వర్గాల భజన కమిషన్ ఉత్తరువులు జారీ చేయ్యబడ్డాయి వీ, ఆయా రాష్ట్రాల కేంద్ర ప్రభుత్వ గెజిట్లలో అవి ప్రకటించబడినంవెంట విడ్డాయని వ్యవసాయ స్టేట్ మంత్రి డాక్టర్ సరోజిని మహిషి, రాజ్యసభకు ఎమాధానం చెప్పారు.

క్రూడాయిల్ ఉత్పత్తి

1974-75 సంవత్సరంలో ఆయిల్ ఇండియా ఆయిల్ అండ్ నేచురల్ గాస్ కమిషన్ ఉత్పత్తిచేసే సుమారు 37 50,000 టన్నులు, 1977-78 సంవత్సరంలో 38 లక్షల టన్నులకు పెరుగుతుందని పెట్రోలియం, రసాయనశాఖ మంత్రి శ్రీ కె డి మాలవ్యా నేడు రాజ్యసభలో చెప్పారు

నూనెబుడ్డి కర్మాగారాలు, మార్కెటింగ్ కంపెనీలను అదుపులోకి తీసుకునేవేళలకు తగిన సమయంలో అస్సాం నూనెకంపెనీని ప్రభుత్వ రంగంలోకి తీసుకు రావడం జరుగుతుందని చెప్పారు

గౌహతి నూనెబుడ్డి కర్మాగారం విస్తరణకు, డిగ్‌బోయ్ నూనెబుడ్డి కర్మాగారాన్ని స్వాధీనం చేసుకు, ప్రస్తుతం వివరించిన గాను కోరుతూ ప్రభుత్వంవద్దకు రాయబార వర్గాలు వచ్చాయని తెలియజేశారు

వాణిజ్య కార్పొరేషన్ ద్వారా మందుల దిగుమతి

వాణిజ్య కార్పొరేషన్ల ద్వారా మందుల దిగుమతులను యింకా విస్తృత పరచాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ద్వారా విస్తృత స్థాయిలో దిగుమతి చేసుకోవలసిన మందులు కాబితాలో చ్చేం ఉదా॥ కరకాల మందులు, మధ్యరకం మందులు మొత్తం దిగుమతులలో 60 శాతం వుంటాయని చెప్పారు

నూతన ఎగుమతి కౌంసిల్ హిందూస్థాన్ యాంటిబయోటిక్ లిమిటెడ్‌కు రు. 48 కోటు పెట్టుబడి పెట్టాలని ప్రణాళికా సంఘం ప్రతిపాదించింది

పిరోజ్‌పూర్‌లో పెన్సిల్యాలిన్ యాసిడ్ పైస్థాన్ తయారీ నెలకొల్పాలని, ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ స్థానపరిశోధన జరుగుతోందని తెలిపారు.

మహారాష్ట్ర మంత్రుల పి. ఎ. ల సమ్మె

బొంబాయి, మే 12

ఈరోజు 24 వ రోజుకు చేరిన మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెలో మంత్రుల ఎర్రబస్సు అసిస్టెంట్లు ఎక్కువ మంది చేరారు

ఇప్పటివరకు వారిని సమ్మెనుండిమినహాయించారు

సచివాలయంలో ఒక మంత్రి పి ఎ మాత్రమే పనిచేస్తున్నారు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కేవలం అర డజను మంది మాత్రమే పనిచేస్తున్నారు, మంత్రులు అనుమతించినట్లయితే నాలుగవ తరగతి ఉద్యోగులందరు కూడా సమ్మెలో పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి 70 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, మే 12

రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి అని అహ్మద్ రేపు 70 వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటారు.

కిష్టయ్యగౌడ్, భూమయ్యల ఉరిశిక్షల రద్దుకై విజ్ఞప్తి

75 మంది పార్లమెంటు సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

నక్సలైటు గిరిజన భైదీలు శ్రీయుతులు కిష్టయ్యగౌడ్ భూమయ్యలకు మరణశిక్షను రద్దుచేయవలసిందిగా 75 మంది పార్లమెంటు సభ్యులు ఒక ప్రకటనలో రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరిని అభ్యర్థిస్తూ విజ్ఞప్తి చేశారు

అధ్యక్షులు శ్రీ దార్జి ఫెర్నాండెజ్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు స్వతంత్ర భారత దేశంలో రాజకీయ నేరాలకు సంబంధించి ఉరిశిక్షలు అమలుజరపడం ఇప్పటివరకు అలవాటుగా లేదని ఆయన తెలిపారు.

ఢిల్లీలో యిద్దరు ప్రముఖ బారిస్టర్ల విజ్ఞప్తి

మద్రాసు హైకోర్టు బారిస్టర్ శ్రీ దేవదాస్ అడ్వకేట్ జనరల్ శ్రీ నాగరాజ అయ్యర్ రోజు గిరిజన నక్సలైట్ భైదీలు కిష్టయ్యగౌడ్ భూమయ్యల ఉరిశిక్షలు రద్దుచేయవలసిందిగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు స్వతంత్ర భారత దేశంలో రాజకీయ నేరాలకు సంబంధించి ఉరిశిక్షలు అమలుజరపడం ఇప్పటివరకు అలవాటుగా లేదని ఆయన తెలిపారు.

ఢిల్లీలో యిద్దరు ప్రముఖ బారిస్టర్ల విజ్ఞప్తి

మద్రాసు హైకోర్టు బారిస్టర్ శ్రీ దేవదాస్ అడ్వకేట్ జనరల్ శ్రీ నాగరాజ అయ్యర్ రోజు గిరిజన నక్సలైట్ భైదీలు కిష్టయ్యగౌడ్ భూమయ్యల ఉరిశిక్షలు రద్దుచేయవలసిందిగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు

రాజ్యసభలో భూపేష్ ప్రభృతుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

నక్సలైట్ గిరిజన భైదీలు కిష్టయ్యగౌడ్, భూమయ్యల మరణశిక్షను రద్దుచేయవలసిందిగా నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా యితర ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు

జీరో అవర్‌లో శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ ప్రస్తావించగా దానికి కాంగ్రెసు సభ్యులు శ్రీ చంద్రశేఖర్, బి యల్. డి సభ్యులు శ్రీ రాబిరేలు బలపరిచారు రాజకీయ కారణాలపై వ్యక్తులను ఉరితీయటం సమర్థనీయంకాదని వారు అన్నారు

నక్సలైటను విన్న ఉరితీయవలసివుండగా, అంతకు చివరి నిమిషంలో వారికి శిక్షను నిలిపివేసినందుకు విమర్శించిన విషయాన్ని శ్రీ గుప్తా ప్రస్తావించారు.

సమయం 48 వ తేదీన ఉరితీయవలసి వుండగా కొన్ని పార్టీల విజ్ఞప్తిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ గుప్తా అన్నారు.

మరణశిక్షను రద్దుచేయవలసిందిగా కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది, దానిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది ఇప్పటికైనా మరణశిక్షను రద్దు చేయాలి అని శ్రీ గుప్తా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతిగా మీ హయాంలో రాజకీయ కారణాలపై యిదవ నక్సలైట్ భైదీకు ఉరిశిక్ష అమలుకలిగిన తర్వాత మీరు మాట్లాడినట్లుగా శ్రీ భూపేష్‌గుప్తా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా ప్రతిరోజు శ్రీయుతులు కిష్టయ్యగౌడ్ భూమయ్యల ఉరిశిక్షను రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రస్తావిస్తూ ఉన్నారు అని తెలియజేస్తున్నది.

శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ శ్రీ చంద్రశేఖర్ బిహారీలో ఉరితీయబడిన ఖైదీకి సంబంధించి ప్రస్తావిస్తూ రాజకీయ కారణాలపై ఉరితీయడం జరిగిందని చెప్పారు

ఇదివరకు నక్సలైట్ భైదీల ప్రాణాలను కాపాడాలని శ్రీ బిహారీ విజ్ఞప్తి చేశారు.

ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

కిష్టయ్యగౌడ్, భూమయ్యల మరణశిక్షను రద్దుచేయవలసిందిగా పోషరిస్టుపార్టీ నక్సలైట్ భైదీలు కిష్టయ్యగౌడ్, భూమయ్యల మరణశిక్షను రద్దుచేయాలి

బరోడా మే 12

నక్సలైట్ భైదీలు శ్రీయుతులు కిష్టయ్యగౌడ్, భూమయ్యల ఉరిశిక్షను రద్దుచేయవలసిందిగా, పుర్వకమే రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ రాష్ట్రపతికి శ్రీ సర్వర్దీన్ అలీఅహ్మద్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రభృతులు టెలిగ్రాములు పంపారు.

పాలకం త్యాగంతరువు యే రాజకీయ ఖైదీ వురితీయబడినప్పుడు టెలిగ్రాం పంపిస్తారో ఆంధ్రప్రదేశ్ పీపుల్స్ ఎంక్వైరీ కమిటీ కన్వీనరు శ్రీ మాడ గిరిసమాధి, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ కార్యదర్శులు శ్రీ వంగా సత్యనారాయణ లెనినవాది కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. కృష్ణారావు, కార్యవర్గసభ్యులు శ్రీ శ్రీ ఎం. మహేంద్ర, కార్యదర్శులు శ్రీ మహమ్మదీ రంజాని, శ్రీ ఇందిరా ఎలారెడ్డి శ్రీ రాజి నారాయణరెడ్డి ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గజ్జల యిల్లమందారెడ్డి ప్రదేశ్ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి జి వరలక్ష్మి ప్రదేశ్ ఫ్యాక్టరీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నారాయణ, ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి, ప్రభృతులు వున్నారు

తృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ టెలిగ్రామ్

విజయవాడ, మే 12

నక్సలైట్ భైదీలు కిష్టయ్యగౌడ్, భూమయ్యల మరణశిక్షను రద్దు చేయాలని కోరుతూ కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశంయిరోజు రాష్ట్రపతికి ఒక టెలిగ్రామును పంపించింది.

అలాగే నవంబర కమ్యూనిస్టు సమితుడు మరో టెలిగ్రామ్ రాష్ట్రపతికి పంపించింది.

విశాలాంధ్ర దినపత్రిక సంపాదక వర్గం, మేనేజింగ్ ఎడిటర్ పిన్నింటి, కార్మికులు కూడ నేడు టెలిగ్రామును పంపించారు.

ఉరిశిక్షను రద్దు చేయాలని పరిషత్ విజ్ఞప్తి

ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకుల టెలిగ్రాం

హైదరాబాద్ మే 14

నక్సలైట్ భైదీలు శ్రీయుతులు కిష్టయ్యగౌడ్ భూమయ్యల ఉరిశిక్ష అమలును నిలిపివేయవలసిందిగా, పుర్వకమే రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ రాష్ట్రపతికి శ్రీ సర్వర్దీన్ అలీఅహ్మద్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రభృతులు టెలిగ్రాములు పంపారు.

పాలకం త్యాగంతరువు యే రాజకీయ ఖైదీ వురితీయబడినప్పుడు టెలిగ్రాం పంపిస్తారో ఆంధ్రప్రదేశ్ లీగల్ ఎయిడ్ కమిటీ కన్వీనరు శ్రీ మాడ గిరిసమాధి, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ కార్యదర్శులు శ్రీ వంగా సత్యనారాయణ లెనినవాది కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. కృష్ణారావు, కార్యవర్గసభ్యులు శ్రీ శ్రీ ఎం. మహేంద్ర, కార్యదర్శులు శ్రీ మహమ్మదీ రంజాని, శ్రీ ఇందిరా ఎలారెడ్డి శ్రీ రాజి నారాయణరెడ్డి ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గజ్జల యిల్లమందారెడ్డి ప్రదేశ్ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి జి వరలక్ష్మి ప్రదేశ్ ఫ్యాక్టరీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నారాయణ, ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి, ప్రభృతులు వున్నారు

పండుగ వేసులు రాజ్యసభలో

పలువురి ఆందోళన

న్యూఢిల్లీ మే 12

హైకోర్టులోనూ సుప్రీం కోర్టులోనూ అధికార భాషలో కేసులు పెండింగ్‌లో వుండిపోవడంవల్ల నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తంచేసి, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేటట్లు ప్రభుత్వం తర్వాతలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రాల హైకోర్టులో ప్రస్తుతము నున్న పాలనా భర్తీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అడిగిన విషయమింగాలని శ్రీయుతులు జగదీష్ ప్రసాద్ మాథూర్, ఆర్, కె ఖన్నా, ఎకాకోపిరి రాష్ట్ర రాజనారాయణ్ భూపేష్‌గుప్తా డిమాండ్ చేశారు,

ఎన్నిక జరుగుతున్న కోర్టులో వేలకొద్దీ సివిల్ కేసులు పెండింగులో వుండిపోవడం చాలా సంవత్సరాల తరబడి కోర్టులో ప్రజలు తమ్మీనిను పట్టుకుని భూపేష్‌గుప్తా తెలిపారు,

న్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సరోజిని మహిషి సమాధానం చెబుతూ గత మూడు సంవత్సరాలలో హైకోర్టుల్లో పెండింగ్‌లో వున్న కేసుల సంఖ్య దాదాపుగా తగ్గిందని తెల్పారు

న్యాయాలను తొలగించడానికి కోర్టులు తమ సొంత విధానాలను రూపొందించుకొన్నాయని, ప్రభుత్వంకూడా అనేక చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.

ఈ విషయాన్ని పరిశీలించుటకు 1969 లో భారత ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కమిటీ ఈ సమస్యా పరిష్కారానికి అనేక సిఫార్సులు చేసిందని అమె తెలిపారు

ప్రస్తుతం హైకోర్టు 41 న్యాయమూర్తుల స్థానాలు భర్తీ అవుతున్నాయని అమె తెల్పారు

మంజూరుకాబడిన 333 న్యాయమూర్తుల స్థానాలకుగాను 297 మంది న్యాయమూర్తులు నియమించబడి వున్నారని తెలిపారు.

పెండింగ్ కేసులు, కేసుల పరిష్కారంలో జరిగే జాప్యానికి గల అన్ని కారణాలను ఒక్కొక్కటి పరిశీలించి చర్యలు తీసుకుంటామని అమె అన్నారు

ఢిల్లానే మద్రాసుగా

మద్రాసు, మే 12

లోకసభ స్పీకర్ శ్రీ జి యస్ ధిల్లాన్ యిరోజు ఉదయం ఏడింటి ఇక్కడ మరణించారు.

కీసింగర్ అడుగు జాడల్లో జయప్రకాశ్

కటకే బహిరంగసభలో పలువురి వివరణ

కటక్, మే 11

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అమెరికా సైనిక సహకారమాదిపతులు ఇంటగా వ్యవహరించడమే గాక దేశంలో ప్రాణం స్థానమను కీసింగర్ కొత్త ప్రస్థానం "అనివార్యం" తీసుకురావడంపై సలహాలు చేస్తున్నారని నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు విశదంగా విమర్శించారు

పాసిస్టు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్నికైన యీ సభలో ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ శతపతి తోడ కార్మిక శాఖ మంత్రి శ్రీ కె ఎ ఘూతరెడ్డి కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగించారు.

ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి అంతర్జాతీయ పెట్టుబడి ద్వారా తమ సర్వం గడుపుకునేందుకు అభివృద్ధి నిరోధక పెట్టుబడిదారీ అనితిశక్తులు చేయులు కలసాయని శ్రీయుతులు అన్నారు

దేశ సామాజిక ఆర్థిక ఎదుగుదలకు పెట్టుబడిదారులకు అవకాశం కల్పిస్తే ప్రజాతంత్ర, ప్రగతిశీల శక్తులు నాశనమయ్యే ప్రమాదమున్నదని శ్రీ రమ వాన రెడ్డి హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రాంతి చీల్చేందుకు జయప్రకాశ్ నారాయణ్ పెద్ద కుట్ర పన్నారని, కాంగ్రెసులోనే కొంతమంది స్నేహితులుగా చేసుకున్నారని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు ఈ "స్నేహితులు" జయప్రకాశ్‌తో తర్వాతనే విభజనాన్ని లేవనెత్తుతున్నారని చెప్పారు

కర్నాటకలో స్థానంలేదు

కర్నాటకలో జయప్రకాశ్ ఉద్యమానికి స్థానంలేదని ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ కె హెచ్ పాటిల్ నిన్న బెంగుళూరులో ప్రకటించారు

దాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలపట్ల పరిణతి లేకుండా జయప్రకాశ్ వెనక్కి తగిలిపోతుందని అన్నారు అనుచరులు చెప్పారు కొంతమంది మాజీ ప్రతిపక్ష ఉన్నతాధికారులు రాష్ట్రంలో జే పి ఉద్యమాన్ని బలపరచడమ్మన్నారని అయినప్పటికీ

ప్రతీపాత శక్తుల ప్రతినిధి జె.పి.తో మార్క్సిస్టుల మిలాఖత్

కారణితో తల గొక్కోవద్దని మార్క్సిస్టు పత్రిక "విశ్వకేరళం" హెచ్చరిక

తిరువనంతపురం మే 12

మే 11 న కేరళకు వస్తున్న జయప్రకాశ్ నారాయణ్‌ను ఘనస్వాగతం యిచ్చే సన్నాహాల్లో కేరళ మార్క్సిస్టు పార్టీ తలమునకలైంది. ఆ గ నాయకులు శ్రీ నంబూదిరిపాద్ నాయకత్వాన ఎర్రాట్లు జరుగుతున్నాయి. అయితే మార్క్సిస్టుపార్టీ వర్గ "విశ్వకేరళం" మాత్రం జే పి పర్యటనపై విమర్శించింది అదుపు వెనుకదుస్తున్న వారిని కూడా విమర్శించింది జే. పి. అతని అనుచరవర్గంపై ఒక కన్నువేసివుంచాలని హెచ్చరించింది.

"ఎర్రకారిడార్" సమీపమార్క్సిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పి టి కుంజుముహమ్మద్ ప్రచురిస

విశాలాంధ్ర

1975 మే 13 మంగళవారం

విద్యుత్‌బోర్డు అనుచిత ధోరణి

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ అంజయ్య యిటీవల హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ బోర్డు కార్మికుల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ ఈ పరిశ్రమలో ఎన్ ఎమ్ ఆర్. పద్ధతి రద్దు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, విద్యుత్ బోర్డు దానిని పడనీయడంలేదని వెల్లడించారు.

ప్రభుత్వాన్నే లోసిరాజనే పరిస్థితి విద్యుత్ బోర్డుకు ఉన్నదంటే అది చాలా విచిత్రమే కాదు చాలా శోచనీయమైన విషయం కూడా.

నామినల్ మస్టర్‌రోల్ వర్కర్ హోదాదారు తదితర పేర్లతో ఎనిమిది పది సంవత్సరాలు పనిచేయించుకుంటూ వారిని శాశ్వతిక కార్మికులుగా, ఉద్యోగులుగా ఎట్టి సర్వీసు గ్యారంటీలు, నిబంధనలు వర్తింపకుండా జేయడం అందులో. ప్రభుత్వ యాజమాన్యాన ఉన్న పరిశ్రమలలో దారుణమైన విషయం.

ఎన్ ఎమ్. ఆర్ పద్ధతిని రద్దు నిరాకరణకు విద్యుత్ బోర్డు చెప్పే వాదనలు ప్రైవేటు యజమానులు చెప్పవలసిన వాదనలు మాత్రమే. పారిశ్రామిక సంబంధాలలో ప్రైవేట్ రంగానికి ఆదర్శవంతం ఉండవలసిన ప్రభుత్వరంగం కార్మికులకు ఈ విధంగా వక్రతరబడి అన్యాయంచేయడం మరింత గర్హించదగిన విషయం. రైల్వేల్లో ఇతరశాఖలలోకంట్రాక్టు కార్మికుల పేరిట ఇటువంటి అన్యాయమైన విధానాలనే కొనసాగించుతున్నారు.

విద్యుత్ బోర్డులో ఒకవైపు ఈ విధంగా కార్మికులను ఎన్. ఎమ్. ఆర్ ద్వారా అన్యాయం చేస్తూ మరోవైపు అంతులేని దుబారా, దుర్వ్యయం అవినీతి కొనసాగుతూనే ఉంటాయి. విద్యుత్ అక్రమ వినియోగం ద్వారా విద్యుత్ బోర్డు నష్టపోయేది నష్టపోతూనే ఉంటుంది.

ఎన్. ఎమ్. ఆర్. పద్ధతిని రద్దుచేసే విషయమై పరిశీలనకు ఒక కమిటీని నియమించడానికి కూడా ప్రయత్నం జరిగినట్లు, కాని ఆ ప్రయత్నంకూడా విద్యుత్ బోర్డు అడ్డుకొట్టగల్గినట్లు కనిపిస్తూంది. కేవలం ఫైళ్లు [illegible] ద్వంద్వాధికారాన్ని [illegible]ట్లు దీనివిబట్టి వస్తుంది. [illegible]లోనే వెంటనే స్వస్తిచెబు[illegible] ఇక ఎట్టి ఆలస్యం లేకుండా [illegible]కుంటుందనీ ఆశిస్తున్నాం.

జులై 1నుంచి రాష్ట్రవ్యాపితంగా బూపోరాటం : యు. పి. కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

ఒంగోలు, మే 11

వచ్చే జులై 1 నుంచి భూపోరాటం ప్రారంభించడానికి ఉత్తర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది. మొన్నటినుంచి కొనసాగుతున్న కార్యవర్గ సమావేశం నేడు ముగిసింది.

రాష్ట్రంలోని పది మూడు జిల్లాల్లో ఉధృత స్థాయిలో భూపోరాటం జరపడానికి కార్యవర్గం నిర్ణయించినట్లు పత్రికా ప్రకటనలో తెలిపాడు.

మీర్జాపురంజిల్లాలో రాష్ట్ర వైద్యశాఖమంత్రి శ్రీ లక్పతి త్రిపాఠీకి చెందిన గోపాలపూర్ క్షేత్రం అనవసరపు భూములు పంపిణీకి పంపించిన కార్యక్రమం ఎదురైనదని కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ దావర్ వేడిక్కడ వెల్లడించారు.

దేశవ్యాపితంగా ఎన్. ఎమ్. డి. సి. సిబ్బంది నిరశనం

హైదరాబాద్, మే 11

వేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిబ్బంది రేపు దేశవ్యాపితంగా రోజే నిరశనం జరుపుతుంది.

ఉక్కు పరిశ్రమలోని సిబ్బందితో సమానంగా తమ వేతనాలు పెంచాలన్నది వారి ప్రధాన డిమాండ్.

ఎన్. ఎమ్. డి. సి యాజమాన్యం సిబ్బంది న్యాయమైన కోర్కెలపట్ల మొండి వైఖరి అవలంబిస్తున్నదని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ దావర్ వేడిక్కడ వెల్లడించారు.

ప్రావిడెంట్ ఫండ్ నిల్వలు

న్యూఢిల్లీ, మే 11

ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ నిల్వలు రూ.1450 కోట్లమేరకు పుంజుకోవచ్చని భావిస్తోంది. గత సంవత్సరం రూ. 1390 కోట్ల మేరకు యీ నిల్వలు వున్నవి.

దేశంలో 50 లక్షల మందికి పైగా పుటుకతోనే అంధులు

మదురై, మే 11

దేశంలో 50 లక్షలమందికి పైగా పుటుకతోనే అందులైనవారున్నారని, ఒకటి నుండి ఆరుదు సంవత్సరాల లోపు వయసుగల దాదాపు అక్షమంది పిల్లలు కంటి జబ్బులతో బాధపడుతున్నారని ప్రముఖ కంటివైద్యుడు డాక్టర్ వెంకటస్వామి వేడిక్కడ చెప్పారు.

ఇక్కడ షాపుర్తకమల్ నర్సింగ్ హోం కంటి అస్పత్రిని ప్రారంభిస్తూఆయన పైవిధంగా అన్నారు.

ఇలవర్తక అహారకొరత, అలవర్తం వల్ల ఈ కంటిజబ్బులు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో నివసించే మెజారిటీ ప్రజల ఆర్థిక పరిస్థితులు తమ కంటివైద్య కనుపుణం కోరడం జబ్బుల వ్యాప్తికి ఇతర కారణాలు అని ఆయన చెప్పారు.

గుజరాత్ గవర్నర్ బదిలీకి "ఎజ్జప్తే"

బొంబాయి, మే 11

గుజరాత్ గవర్నర్ శ్రీ కె కె విశ్వనాథన్‌ను, ఆయన సహధర్మచారిణి హెచ్. పి. శర్మను వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి శ్రీ తనంత్ గజేంద్ర గడ్కర్ నేడిక్కడ పత్రికా సమావేశంలో జ్ఞప్తి చేశారు.

వారిద్దరిని బదిలీచేయ పోతే అక్కడ ఎన్నికలు "నిష్పాక్షికంగా జరగవని" ఆయన అన్నారు.

ఎమర్జెన్సీలోగ కార్యవర్గసమావేశం

సయత్ వివరణ

కోజికోడ్, మే 11

ఈ నెల 26, 27 తేదీలలో యిక్కడ జరుగనున్న ఎమర్జెన్సీ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశంలో రాజకీయ పరిస్థితి, వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు, జయప్రకాశ్ ఉద్యమం కేరళ పార్టీలో కాంగ్రెస్ పరిణామాలను సమీక్షించడం జరుగుతుందని పార్టీ అధ్యక్షులు ఇ ఎమ్ సులేమాన్ సయ్యత్ యిం. పి వేడిక్కడ చెప్పారు.

జయప్రకాశ్ ఉద్యమం లక్ష్యాలను సంబంధించినంతవరకు మేము బలపరుస్తాము అయితే ఆయన పద్ధతులు విరుద్ధంగా లేవు. దేశంలో అశాంతికరం సంభవిస్తాన్ని అసమతిస్తాం. జాతీయఅభివృద్ధి కార్యక్రమాలలో మేము పాల్గొంటాము, జనతా అభ్యర్థులు, స్వతంత్రులు ఎన్నికలలో పాల్గొనే ప్రతిపాదనలను మేము వ్యతిరేకిస్తాము జయప్రకాశ్ ఉద్యమం పట్ల పార్టీ వైఖరిని జాతీయ కార్యవర్గం నిర్ణయిస్తుంది. అని ఆయన చెప్పారు

కేరళలో కాంగ్రెస్ మా పార్టీపట్ల ప్రత్యేక వైఖరి అవలంబిస్తున్నది రాష్ట్రంలో ఉభయపార్టీల మధ్య కొన్ని సర్దుబాటులున్నాయి. ముస్లిం సర్వీస్‌లీగ్, అపోజిషన్ యూనిటీ ఉద్యమాలకు సంబంధించి మా డిమాండ్లను ఆమోదిస్తే అభివృద్ధికాత స్థానంలో కాంగ్రెస్‌తో మేము సహకరిస్తాము అని ఆయన చెప్పారు.

బారువాతో బహుగుణ చర్చలు

న్యూఢిల్లీ, మే 11

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవకాంత్ బారువాతో గంట సేపు చర్చించారు.

యు. పి. రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితిపైనా చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ బహుగుణ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ మార్గదర్శకత్వం కోసం కాంగ్రెస్‌కు వచ్చామని తెలిపారు.

ఆయన రేపు వధానితో చర్చించవచ్చు పని తెలుస్తున్నది

కేంద్ర మంత్రులు శ్రీయుతులు కేదార్ నాథ్‌సింగ్, జస్టిస్ రహమాన్ అన్సారీ, యు పి శాసనసభ్యులు ఎత్తులు శ్రీరామేంద్ర వర్మ వేడు బారువాను కలిసి ఆ కొన్నిలో తమ అభిప్రాయాలను వివరించినట్లు తెలుస్తున్నది. ఆ విషయమై అవసరమైన తరువాత తీసుకోవడానికి ప్రయత్నిస్తానని శ్రీ బారువా హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

చర్చలద్వారా పరిష్కారం

జాతీయ, మే 11

ఉత్తర ప్రదేశ్‌లో తలెత్తిన రక్షాభాగ్ని సమస్యను చర్చలద్వారా పరిష్కరించుకోవడం కాని తర్వాతనే కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితుడు నేడిక్కడ అన్నారు.

ఇటీవల మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించిన అనంతరం సంక్షోభం ఇటువంటిదేనని అయన పత్రికా సమావేశంలో అన్నారు.

అసమ్మతివర్గీయులు రాజీయ ప్రయోజనాలకోసమేఆందోళనలు చేస్తున్నమాటనిజమే అయినా ప్రజా ప్రయోజనాన్ని వారి ఆందోళనలను నిర్లక్ష్యంచడం మంచిదికాదని శ్రీ దీక్షిత్ అన్నారు

నెల్లూరు జిల్లా వార్తలు

పట్టణాల అభివృద్ధికి ఆర్థికకమిషన్ ఏర్పాటు

పారిశ్రామికవాటికకు నీటిసరఫరా పథకాన్ని ప్రారంభిస్తూ మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు వెల్లడి

నెల్లూరు, మే 11

పట్టణాల అభివృద్ధికిగాను ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటుచేసే ఎతిపాదన ప్రభుత్వపరిశీలనలో వున్నదని మున్సిపల్‌శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఈనెల 8వతేదీన యిక్కడనెలూరు పారిశ్రామికవాటికకు నీటి సరఫరాపథకాన్ని ప్రారంభిస్తూతెలియచేశారు.

ప్రజలు మున్సిపాలిటీలకు క్రమంగా పన్నులు చెల్లించాలని, మున్సిపాలిటీలే స్వంత వనరులు సమకూర్చుకోవాలని శ్రీ సుబ్బారాయుడు కోరాడు

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన జిల్లాకలెక్టరు శ్రీ యు కె రామ్ మాట్లాడుతూ జిల్లాలో నీటికొరత సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీనిచ్చాడు

మున్సిపాలిటీ చైర్మన్ అధ్యక్షత శ్రీ పి ఎంగేశ్ రావు ఆహ్వానితులకు స్వాగతం చెప్తూ నీటి సరఫరా పథకానికి మొత్తం 4.5 లక్షలు వ్యయమవుతుందని చెప్పారు ఇందులో రు 1.75లక్షలు పారిశ్రామికవాటికదాన్లు చెల్లిస్తున్నారని, మిగతా మొత్తాన్ని మున్సిపాలిటీ అందజేస్తుందని తెలిపారు ఈ పథకంవల్ల పారిశ్రామిక వాటికకు, వాటిక చుట్టు వున్నజిల్లాకు నీటిసరఫరా అవుతుంది

షాపు రూములకు ప్రారంభోత్సవం

శ్రీ చల్లా సుబ్బారాయుడు నిన్న మద్రాసు బస్‌స్టాండ్‌వద్ద, ఎస్కలేటర్‌పక్కనవద్ద షాపు రూములకు ప్రారంభోత్సవం చేశారు. ఎ. సి హాళ్ళవద్ద షాపు రూములకు మెనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల సందర్భంగా పైపెక్టర్ ఆఫీసరు ఏర్పాటు చేసిన బహుమతి సభకు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

పైపెక్టర్ ఆఫీసర్ శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ పనులు పెంచుకునేందుకు షాప్ రూమ్స్ ఎతకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకుగాను రాష్ట్రప్రభుత్వం రు. 220 లక్షలు రుణంగా యిచ్చిందని తెలిపారు. మున్సిపాలిటీ ప్రాంతంలో డ్రైనేజీ మరియు అభివృద్ధికార్యక్రమాలను నిర్వర్తించేందుకు సిద్ధిక్ గ్రాంట్లను ఎక్కువ యివ్వాలని కోరారు.

శ్రీ సుబ్బారాయుడు మాట్లాడుతూ మున్సిపాలిటీలవద్ద మిగిలిపోయిన విధులు మాత్రమే వున్నాయని, పట్టణాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మున్సిపల్ ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించవలసిందేనని చెప్పారు. ధరలు పెరిగినందున నిర్మాణ వ్యయానికి అనుగుణంగా నీటి పన్నును పంపు ఐదు రూపాయలుగా చేయడం జరిగిందని తెలిపారు

తర్వాత సభకు అధ్యక్షత వహించిన శ్రీ అనం వెంకటరెడ్డి మాట్లాడుతూ నీటి పన్ను బాగా ఎక్కువగా నిర్మాణ వ్యయానికి మించివున్నదని అన్నారు మున్సిపాలిటీలు అదాయం పెంచుకునేందుకు అదనంగా పన్నులు విధించడమే మార్గమని చెప్పారు.

పైపెక్టర్ పథకాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి సహాయంతో త్వరగా పూర్తిచేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

గవర్నర్ శ్రీ ఓబులరెడ్డిచే శ్రీహరికోట సందర్శన

గవర్నర్ శ్రీ యస్. ఓబులరెడ్డి మే 9 ఒకటవ తేదీన శ్రీహరికోటవద్ద గల రాకెట్ కేంద్రాన్ని సందర్శించారు

ప్రాజెక్ట్ ఇంజనీర్ దాసు వై కె రావు, కలెక్టర్ శ్రీ యు కె రామ్ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ శ్రీ హెచ్ కె బాబు, సబ్‌కలెక్టర్ శ్రీ డి జానకి, కలెక్టర్ ఎన్ టి ముని రత్నం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకయ్య, గూడూరుపేటఉపతహశీల్దార్ శ్రీ బి. విశ్వాసరావు గవర్నరుకు స్వాగతం చెప్పి ప్రాజెక్టులోని వివిధ యూనిట్లను చూపించారు. డాక్టర్ వై. కె రావు తమ కార్యక్రమాలను వివరించారు

తర్వాత శ్రీ ఓబులరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టులో కృషిచేస్తున్న శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న బృహత్ కార్యక్రమాలను అభినందించారు.

సూళ్ళూరుపేట సంచారాన్ని అధ్యక్షులు శ్రీ పేరిరెడ్డి, శాసనసభ్యులు శ్రీ వెంకటమల్లయ్య, సర్పంచ్ శ్రీ వెంకటేశ్వర గుప్తాలు గవర్నరుకు ఒక మెమొరాండం సమర్పిస్తూ సూళ్ళూరుపేటకు రక్షిత నీటి పథకాన్ని కేటాయించాలని, ఇరిగేషన్ కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

లా కాలేజీ ప్రారంభం

నెల్లూరు, మే 11. లా కాలేజీ ప్రారంభాన్ని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ గంగాధరరావు ప్రారంభిస్తూ దేశానికి న్యాయకర్తలు వహించే బాధ్యతను యువతరం చేపట్టాలని కోరారు. అతిరథులు లా కాలేజీ విద్యార్థులకు శిక్షణ యివ్వాలని సూచించారు

నెల్లూరులో లా కాలేజీ ప్రారంభించడం దాని మహత్మ్యం న్యాయకర్తలు క్రింద ప్రారంభించడాన్ని అభినందించారు లా కాలేజీ అధ్యక్షులు శ్రీ యం వెంకటరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

వ్యవసాయ కార్మిక సంఘాలు

గూడూరు తాలూకా ఉపకలెక్టరి పార్కులో గత నెల 7 వ తేదీన 186 మంది పక్షులతో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడింది.

ఈ సందర్భంగా శ్రీ నాగబోయిన వేణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ పి హెచ్ రమణయ్య పాల్గొని సంఘం ఆవశ్యకతను వివరించారు తర్వాత ఎన్నికైన వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ గోగుదు చిన వెంకటయ్యను అధ్యక్షులుగాను, శ్రీ వానబోయిన వేణయ్యను కార్యదర్శిగాను మరో ఐదుగురు కమిటీసభ్యులను స్వీకరించడం జరిగింది.

నూతనంగా ఏర్పడిన కాలూకా కార్మికసంఘం గానూరు గ్రామంలో ఈనెల 14 వ తేదీన శ్రీ టి సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మికుల సమావేశానికి శ్రీ రమణయ్య హాజరైనారు

83 మంది సభ్యులతో ఎన్నికలు చేసి ఒక్క సంఘానికి అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీ మాతవరం చిన్నయ్య, కె వెంకటకృష్ణయ్యలు ఎన్నికయ్యారు

బి. ఎడ్. కాలేజీ వార్షికోత్సవం

నెల్లూరు బి ఇడి కాలేజీ వార్షికోత్సవం గత 24 వ తేదీన జరుగగా ప్రధాన అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ శ్రీ వి. రామచంద్రన్ పాల్గొన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా దేశాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులకి ప్రముఖపాత్ర వున్నదని శ్రీ రామచంద్రన్ అన్నారు

సభకు జిల్లాకలెక్టర్ శ్రీ ఎ. కె రావు అధ్యక్షత వహించారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్ వెంకటస్వామి ఆహ్వానితులకు స్వాగతం చెప్పుతూ నెల్లూరులో యం ఇడి సీనియర్ తెలుగుపండిత్ వెంకటరత్నైర్యింగ్ కొన్నుల పుండరీకపేన అవశ్యకతను వివరించారు.

స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ రమేష్ బండా వందన సమర్పణ చేశారు. అందరి పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ పాలిత బహుమతులు పంచారు. థాంప్సన్ సిస్టర్స్ సూర్యనారాయణ్ శ్రీ లక్ష్మీకుమారులు లలించారు.

ఉపాధ్యాయ కేంద్ర వార్షికోత్సవం

ఇందుకూరుపేట ఉపాధ్యాయ కేంద్రం వార్షికోత్సవం ఈ నెల 41 వ తేదీ సమీప ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి 100 మంది ఉపాధ్యాయులు హాజరైనారు.

బాక్‌డెవ ప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వి. ధర్మారావ్ అధ్యక్షతన యీ సందర్భంగా జరిగిన సభలో వందమంది ఎరమణ చేసిన ఉపాధ్యాయులు వి హామ్యూల్, శ్రీమతి సేసు రామమ్మలను శాలువలతో సన్మానించారు

పదవీవిరమణచేసిన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూకె పుచుశోత్తమరావు, ఎం. రమణయ్య, పి వెంకటసుబ్బయ్య, జె ముత్యాలరావు, ఎ ఎన్నారావు, సుందర్ రామయ్య, పి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

కొమురిదిన ర్తి యువమహోత్సవం

గ్రామాల్లో బహుమతి సభలు

కొవూరు తాలూకా కొమురిదిన్తి గ్రామంలో శ్రీ తక్కువంపు గోపాలరెడ్డి యువమహోత్సవ గ్రామంలో శ్రీ మలూరు చిన రమణయ్య అధ్యక్షతన గత నెలలో బహుమతి సభలు జరిగాయి.

ఈ బహుమతిసభలలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుమ్మడి రామచంద్రయ్య పాల్గొని ప్రసంగించారు సభల అనంతరం పోటీ యువ పిల్లల ప్రదర్శన జరిగింది.

రెడ్డివాడ గ్రామంలో భూపంపిణీ పనులు ప్రారంభం

వెంకటగిరి, మే 11

వరంగల్‌జిల్లా నర్సంపేట తాలూకా రెడ్డివాడ గ్రామంలో ఏప్రిల్ 15 తేదీన భూపంపిణీ పనులు జరిగింది

నెల్లూరు జిల్లా పరిధిలోని ఇందిన గ్రామాల రైతులువ్యవసాయకార్మికులు ఈసదస్సులో పాల్గొన్నారు

అందుకాత జరిగిన బహిరంగ సభకు శ్రీ జి. రామయ్య అధ్యక్షత వహించారు.

సభలో జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తిరుగ సత్యన్నారాయణ జిల్లా తుపాకుల యాయకులు శ్రీ ఎన్.పి మోహన్ రావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీ పి హెచ్ అప్పన్న, జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ కంది విజారెడ్డి, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కంది మల్లారెడ్డి భూ పంపిణీ అమలుకు తీసుకోవాల్సిన తర్వాతనుగురించి ప్రసంగించారు.

ఆర్.టి.సి. కార్మికుల నిరసన సమ్మె

వాయిదా

జూన్ 4 వ తేదీకి

హైదరాబాద్, మే 12

మే 15 వ తేదీన జరుపతలపెట్టిన రాష్ట్ర వ్యాపిత ఒక రోజు నిరసన సమ్మెను జూన్ 4 వ తేదీకి వాయిదా వేయాలని ఎ యస్. ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ వర్గం హైదరాబాదులో సమావేశమై నిర్ణయించింది

జాయింట్ లేబర్ కమిషనర్ రాజీ సంప్రదింపులను పూర్తి చేయడానికి అవకాశం కల్పించేందుకు యీ నిర్ణయం తీసుకోబడింది.

ఇది ఇలావుండగా రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ఎ పి యస్. ఆర్ టి. సి మేనేజ్‌మెంటుకు, యూనియన్ ప్రతినిధులకు మధ్య మే 13 న సమావేశం ఏర్పాటు చేశారు. కార్మికమంత్రి కార్యాలయంలో యీ సమావేశం జరుగుతుంది,

వేతనకమిటీని నియమించాలని బోనస్ చెల్లించడానికి అనుగుణంగా ఎక్స్ గ్రేషియో రిందాలని తదితర డిమాండ్ల పాధనకు మే 15 న ఒక్క రోజు నిరసన సమ్మె చేయవలసిందిగా ఎ పి యస్ ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులను ఆదేశించిన సమయం పాఠకులకు విదితమే

మే 14 వ తేదీన సంఘీభావ దినం

శ్రీ ఎ. రాములు ఎజ్జప్తి

హైదరాబాద్, మే 12

ఎక్కౌంట్స్ సిబ్బంది దగా వారి నిరాహారదీక్షను, వారి డిమాండ్లను బలపరుస్తూ మే 14 న సంఘీభావ దినాన్ని పాటించాలని యూనియన్ నిర్ణయించినట్లు ఎ పి యస్ ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. రాములు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు

ఎకౌంట్స్ సిబ్బంది డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తూ మే 14 న భోజన విరామసమయంలో ఎక్కడికక్కడ నిలిచే చోట్లలో సంఘీభావ దినాన్ని పాటించవలసిందిగా రాష్ట్ర వ్యాపితంగా కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రి నివాస వార్తలు

హైదరాబాద్, మే 13

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తన నివాసాన్ని గ్రీన్‌లాండ్స్‌నుండి పంజాగుట్టలోని తన స్వగృహానికి నేటి రాత్రికి మారుస్తున్నారు

మే 13 వ తేదీ నుండి ప్రతిరోజు ఉదయం 9 గంటల తరువాత తనను చూడవచ్చిన వారిని ముఖ్యమంత్రి నివాసంలో కలుసుకుంటారు.

ముఖ్యమంత్రిని చూడగోరిన వారు ఉదయం 8.30 గంటల తరువాత నివాసంలో ప్రవేశించేందుకు అన్ని ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి తన స్వగృహంలో తనను చూడవచ్చిన వారిని కలుసుకోరు.

"సి" విటమిన్ ప్రియులకు హెచ్చరిక!

న్యూఢిల్లీ, మే 11

సి విటమిన్లు రోజూ ఎక్కువ మోతాదులో తీసుకునే వారికొక హెచ్చరిక!

సి విటమిన్లు రోజూ ఎక్కువ మోతాదులో తీసుకోవడంవల్ల దేహంలో సి విటమిన్ నిల్వలు పెరిగిపోతాయని ఒక అమెరికా శాస్త్రవేత్త జాబితాలు వెల్లడించారు

సి విటమిన్‌ను అధికంగా తీసుకోవడం మూలాన దేహంలోని విటమిన్‌లను క్రమబద్ధం చేసే యంత్రాంగం పాడైపోతుందని అలాగే రక్తంలో సి విటమిన్ పెరగ్గిపోగా అదనపు అయిపోయే ప్రమాదమున్నదని కాలిఫోర్నియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గిల్బర్టు షేరాబర్ తెలిపారు.

కరుణానిధికి సల్లజండాలు

రామచంద్రపురం పిలుపు

మద్రాస్, మే 11

తమిళనాడు ముఖ్యమంత్రి ఎక్కడకు వెళితే అక్కడ నల్ల జండాలు ప్రదర్శన జరపాలని అన్నా డి. యం. కె కార్యకర్తలకు అన్నా డి యం కె నాయకులు శ్రీ యం. జి. రామచంద్రన్ నేడు పిలుపునిచ్చారు

ఒకవేళవారు దాడులనుపేతేతమను తాము రక్షించుకోవాలని కూడా ఆయన కోరారు.

ఇటీవల జయప్రకాశ్ నారాయణ్ సందర్భంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలపై డి యం కె ప్రదర్శన నిర్వహించి కొందరిని గాయపరచిన విషయం తెలిసిందే.

లావోస్‌లో మితవాద నాయకులకు ఉద్వాసన

యంతియాన్, మే 14

లావోస్ రాజ్యాంగం 48 వ వార్షికోత్సవం సందర్భంగా మితవాద నాయకులను అధికారంనుంచి తొలగించారు.

పైనిక రంగంలోనూ పౌరసత్వం రంగంలోనూ మితవాద నాయకులకు ఉద్వాసన చెప్పడం జరిగిందని యు. పి ఐ. విలేకరి తెలుపుతున్నారు

నేటి ఉదయం వియంతియాన్‌లోని యుద్ధ స్మారక చిహ్నంవద్ద రాజ్యాంగ వార్షికోత్సవాలు జరిగాయి

ఉత్సవాలకు ప్రధాని సౌవన్నఫౌమా హాజరై సభలకు సంబంధించిన ప్రసంగాలు చేశారు. కార్మికమంత్రి కౌన్లాయియంలో యీ సమావేశం జరుగుతుంది,

వేతనకమిటీని నియమించాలని బోనస్ చెల్లించడానికి అనుగుణంగా ఎక్స్ గ్రేషియో రిందాలని తదితర డిమాండ్ల సాధనకు మే 15 న ఒక్కరోజు నిరసన సమ్మె చేయవలసిందిగా ఎ పి యస్ ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులను ఆదేశించిన సమయం పాఠకులకు విదితమే

మొహిత్ సేన్ కార్యక్రమంలో మార్పు

హైదరాబాద్, మే 12

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మొహిత్ సేన్ యీ నెల 23 వ తేదీ నిజామాబాద్ సభలో పాల్గొనవలసి వుండగా ప్రకటించిన కార్యక్రమం ప్రకారం అయన ఆ రోజున సూర్యాపేట వెళతారు మార్పును గమనించగోరుతున్నాము

కూడాయిల్ నుండి పొటీన్లు

బరోడా, మే 11

కూడాయిల్ నుండి పొటీను తీసే ప్లాన్స్ హాలెండ్, పోయట్ యూనియన్ దేశాల పెట్టుబడులతో బరోడా కూడా చేరింది.

పెట్రో ప్రొటీన్లు తయారుచేసే పరిశ్రమ కర్మాగారం గుజరాత్ నూనెపిండి కర్మాగారంలో నెలకొల్పబడింది మే 8 నుండి అది ఉత్పత్తులు ప్రారంభిస్తోందని కర్మాగారం ప్రతినిధి తెలిపాడు ఈ ఉత్పత్తులు పరీక్షనుకుంటే అంతవు మీద, పెంపుడు పక్షి మీద పరిశోధనలు చేయబడతాయని ఆయన అన్నారు

పెట్రోలియం ప్రపంచ మహాసభ

బోస్టన్, మే 12

ప్రపంచ పెట్రోలియం మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమయింది

విదేశాలనుండి మొత్తం రెండువేల మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు, ప్రధానంగా యీ మహాసభ పాంశికత అంశాలపైనే చర్చిస్తుంది

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఐదవ డ్రా ఫలితాలు

గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో 10-5-75 సాయంత్రం 6 గంటలకు జరిగింది

"ఇ" సిరీస్

ఒక మొదటి బహుమతి
రు 1 00 000
నం 612679

కన్సోలేషన్ బహుమతులు 2
రు. 2,500 చొప్పున
నంబరు 612678 612680

రెండవ బహుమతి
రు. 20,000
నం 764815

కన్సోలేషన్ బహుమతులు 2
రు. 1 000 చొప్పున
నంబరు 764814 764816

మూడవ బహుమతి
రు 5 000
నం 807049

కన్సోలేషన్ బహుమతులు 2
రు 200 చొప్పున
నం. 807048 807050

నవి నాలుగవ బహుమతులు
రు. 500 చొప్పున
క్రింది 5 అంకెల సంఖ్య చివర వచ్చేటట్లుగా ఉన్న నంబరు 16622

100 ఐదవ బహుమతులు
రు. 100 చొప్పున
ఈ క్రింది 4 అంకెల సంఖ్య చివర వచ్చేటట్లుగా వున్న నంబర్లు 3212

4000 ఆరవ బహుమతులు
రు. 50 లు చొప్పున
ఈ క్రింది 3 అంకెల సంఖ్య చివర వచ్చే అన్ని నంబరు 117, 218 066 483

"యఫ్" సిరీస్

ఒక మొదటి బహుమతి
రు. 1 00 000
నం. 996608

కన్సోలేషన్ బహుమతులు (2)
రు 2,500 చొప్పున
నంబరు 996607, 996609

రెండవ బహుమతి
రు. 20,000
నంబరు 768411

కన్సోలేషన్ బహుమతులు (2)
రు 1000 చొప్పున
నం. 768410 768412

మూడవ బహుమతి
రు. 5000
నం 419081

కన్సోలేషన్ బహుమతులు (2)
రు 2 0 చొప్పున
నం 419080 419082

10 నాలుగవ బహుమతులు
